తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
03 అక్టోబర్ 2026
పేజీలు : 8





## మహాత్మాగాంధీ విగ్రహానికి ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్..



**జమ్మికుంట,అక్టోబర్ 2 (జనంసాక్షి):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శుక్రవారం హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంటకు విచ్చేశారు. స్థానిక బీజేపీ నేతలతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూఅక్టోబర్ 2 అంటే ప్రపంచ ప్రజలందరికీ గుర్తుకొచ్చే ఒకే ఒక్క పేరు మహాత్మాగాంధీ. దేశం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయులను మనం ఎన్నో సందర్భాల్లో గుర్తు చేసుకుంటాం.కానీ గాంధీని ప్రపంచమంతా ఎందుకు గుర్తు పెట్టుకుంటోంది? అసలు ఎవరీ గాంధీ? ఈ తరానికి గాంధీలోని గొప్పతనాన్ని ఎందుకు తెలియజేయాలి? కొన్ని రాజకీయ పార్టీలు ఎవరి రాజకీయ ప్రయోజనాల కోసం వారు గాంధీ పేరును వాడుకుంటూ ఆయన గొప్పతనాన్ని ఎట్లా దిగజారుస్తున్నారో అర్థం చేసుకోవాల్సిన అవసరం మనందరిపైనా ఉంది.తన జీవితం మొత్తం ప్రజల కోసమే ధారపోసిన మహనీయుడు గాంధీజీ. ఒంటిపై నూలు పోగు లేకుండా కటిక నేలపై నిద్రిస్తూ సామాన్యుడి ప్రతిరూపంగా చివరి శ్వాస వరకు జీవించిన మహాత్ముడు.సత్యం, ధర్మం, న్యాయమే ఆయన మార్గం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల నాయకులు,పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 02 (జనం సాక్షి);** మహాత్మాగాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ముందుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ సేవలను కొనియాడారు. ఆ మహనీయుడి బాటలో ముందుకు సాగాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, వైద్యాధికారి ఏంజెలాక్రిస్టోఫర్, మైనింగ్ ఏడీ క్రాంతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 02 (జనంసాక్షి);** జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీజీ చిత్రపటానికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..దేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీజీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.

వార్తా లోపలి పేజీలో



**వీణవంక లో వేద పండితులు గూడ జగదీశ్వర్ శర్మ ను పరామర్శించిన హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**వీణవంక అక్టోబర్ 2 (జనంసాక్షి)** వీణవంక మండల కేంద్రానికి చెందిన వేద పండితులు గూడ జగదీశ్వర్ శర్మ కుమార్తె ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం రోజున కరీంనగర్ ఎంపీ,హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వీణవంక మండల కేంద్రంలోని వారి నివాసానికి వెళ్లి వేద పండితులు గూడ జగదీశ్వర్ శర్మ ను పరామర్శించారు.మృతి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇంతే కాకుండా నరసింగాపూర్ గ్రామానికి చెందిన మదుగురి సమ్మిరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో వారి నివాసానికి వెళ్లి పరామశించారు.ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు అయిత రాంబాబు నివాసానికి వెళ్లి నివాసంలో టీ తాగారు,పార్టీ నాయకులతో ముచ్చటించారు.వారి వెంట జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం,మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల విజయ గణపతి,మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్,మాజీ అధ్యక్షులు ఆదిరెడ్డి,పెద్ది మల్లారెడ్డి, ఎనగంటి శ్రీనివాస్,టంగుటూరు రాజ్ కుమార్,సర్పంచులు,మాజీ సర్పంచులు,తోపాటు హుజురాబాద్ ఏసిపి మాధవి,జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకట్,ఎస్ఐ ఆవుల తిరుపతి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- గాంధీ ఆదర్శాలను భావితరాలకు అందించాలి
- గాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

వార్తా 2వ పేజీలో

## జర్నలిస్టుల హక్కుల కోసం గాంధీ విగ్రహం వద్ద నిరసన

○ఆరు డిమాండ్ల పై కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలి
○టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, కొయ్యడ చంద్ర శేఖర్
○జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్ర 'ను కలిసి వినతిపత్రం అందజేత



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 02 (జనంసాక్షి) :** జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) కరీంనగర్ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, కొయ్యడ చంద్ర శేఖర్ లు డిమాండ్ చేశారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు గాంధీ జయంతి సందర్భంగా కరీంనగర్ కలెక్టరేట్ ఆవరణంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో పాలనాధికారి చిత్రా మిశ్ర కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా గాండ్ల శ్రీనివాస్ కొయ్యడ చంద్రశేఖర్ లు మాట్లాడుతూ... బెంగళూరులో జరిగిన ఐజేయూ కార్యవర్గ సమావేశంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని సమావేశం ఆందోళన వ్యక్తం చేసిందన్నారు. మీడియా రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మీడియా సిబ్బందికి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, రద్దు చేసిన చట్టాల స్థానంలో జర్నలిస్టుల చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను పరిరక్షించడంతో పాటు మీడియా కార్మికుల సామాజిక, ఆర్థిక భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నిలిపి వేసిన రైల్వే పసులు పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న నిర్మాణాత్మక,

మిగతా 3లో

## గాంధీ, శాస్త్రి ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకం

**సత్యం, అహింస, సామాజిక సమానత్వమే వారికి నిజమైన నివాళి**

**ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2 (జనంసాక్షి)** కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయం (షబ్బీర్ అలీ క్యాంప్ ఆఫీస్)లో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి 122వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై, మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ అందించిన సేవలు, దేశానికి ఆయన చూపిన మార్గం చిరస్మరణీయమని అన్నారు. సత్యం, అహింస, శాంతి, సహనం, సామాజిక సమానత్వం వంటి గాంధీజీ ఆశయాలు నేటికీ ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. గాంధీజీ కలలుగన్న భారతదేశం అంటే కేవలం రాజకీయ స్వాతంత్ర్యం

మిగతా 2లో

## వికసిత్ భారత్‌లో గ్రామాభివృద్ధి ప్రణాళికకు శ్రీకారం

### పెద్ద వాల్గొట్‌లో గ్రామ మ్యాపింగ్.. గ్రామసభ నిర్వహణ



**సిరికొండ అక్టోబర్ 2 (జనంసాక్షి) :** వికసిత్ భారత్ – గ్రామ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా సిరికొండ మండలం పెద్ద వాల్గొట్ గ్రామంలో గ్రామ మ్యాపింగ్ ప్రక్రియను నిర్వహించి, అనంతరం గ్రామసభ చేపట్టారు. గ్రామంలో ఉన్న అవసరాలు, మౌలిక వసతులు, ప్రజలకు సంబంధించిన సమస్యలను గుర్తించి సమగ్ర గ్రామ అభివృద్ధి ప్రణాళిక రూపొందించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ అవసరాలను ప్రజల నుంచి తెలుసుకుని, ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను గుర్తించి ప్రణాళికలో చేర్చే అంశాలపై గ్రామసభలో చర్చించారు. ప్రజల భాగస్వామ్యంతో రూపొందించే అభివృద్ధి ప్రణాళిక ద్వారా గ్రామంలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.గ్రామ ముఖచిత్రాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేకంగా రూపొందించిన ముగ్గులు, రంగవల్లులు ఆకర్షణీయంగా నిలిచాయి. గ్రామ అభివృద్ధి ప్రణాళికలో పొందుపరచాల్సిన అంశాలను సృజనాత్మకంగా వివరిస్తూ ఏర్పాటు చేసిన ఈ ముగ్గులు, రంగవల్లులు పలువురిని ఆకట్టుకున్నాయి. గ్రామాభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్, ఉపసర్పంచ్ తలకట్ల రాములు, వార్డు సభ్యులు గొల్ల రుక్మిణిబాయి, ఉప్పరి గోపి, నాయుడు నవీన్, అప్పనబోయిన చిట్టిబాబు, గ్రామ కార్యదర్శి మలావత్ రాజు, కారోబార్ బొబ్బిలి గంగాధర్, ఏఎన్ఎం బి. విజయ, ఆశా వర్కర్ ఎం. సుజాత, గ్రామ శాఖ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## సిరికొండ మండలంలో ఘనంగా గాంధీ జయంతి

**సిరికొండ అక్టోబర్ 2(జనంసాక్షి):** సిరికొండ మండలంలోని పలు గ్రామాల్లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పెద్ద వాల్గొట్, కొండూర్, సిరికొండ,పోతునుర్ న్యావ నంది, రావుట్ల, తాళ్ల రామడుగు, గడ్కోల్, నర్సింగ్‌పల్లి, మైలారం, చిన్న వాల్గొట్, కొండాపూర్, తుంపల్లి, హుస్సేన్ నగర్ గ్రామాల్లో గాంధీ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్య సాధన కోసం చేసిన పోరాటాన్ని, అహింసా సిద్ధాంతాన్ని పలువురు స్మరించుకున్నారు.గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, యువత, ప్రజలు పాల్గొని గాంధీజీకి ఘనంగా నివాళు లర్పించారు. గాంధీజీ చూపిన అహింస, సత్యం, స్వచ్ఛత మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# గాంధీ, శాస్త్రి ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకం

మాత్రమే కాదని, ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, సామాజిక న్యాయం, ఆర్థిక భద్రత, మత సామరస్యం కలిగిన సమాజమని షబ్బీర్ అలీ అన్నారు. గాంధీజీ అనుసరించిన సత్యం, అహింస మార్గాలు ఎప్పటికీ ప్రాసంగికమని, సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను తమ జీవితాల్లో ఆచరించాలని పిలుపునిచ్చారు.

**నిరాడంబరత, నిజాయితీకి ప్రతీక లాల్ బహదూర్ శాస్త్రి**

మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలను ఈ సందర్భంగా షబ్బీర్ అలీ స్మరించుకున్నారు. నిరాడంబర జీవనం, నిజాయితీ, క్రమశిక్షణ, దేశభక్తికి శాస్త్రి ప్రతీకగా నిలిచారని అన్నారు. దేశ భద్రతతోపాటు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఆయన ఇచ్చిన "జై జవాన్ ? జై కిసాన్" నినాదం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి వంటి మహనీయుల జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దేశం కోసం వారు చేసిన త్యాగాలు, ప్రజాసేవ పట్ల చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, అన్ని వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి, మాజీ డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, కామారెడ్డి పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, ఇప్ప శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూమని బాలరాజ్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడ్కోల్‌లో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ

**సిరికొండ అక్టోబర్ 2(జనం సాక్షి ):** సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలనపై గ్రామసభలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాలల భవిష్యత్తుపై వాటి ప్రభావం, చట్టపరమైన చర్యలపై అవగాహన కల్పించారు.గ్రామంలో బాల్య వివాహాలను ప్రోత్సహించబోమని, ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి అడ్డుకునేందుకు కృషి చేస్తామని సర్పంచ్ సాంద్రలత శంకర్ తెలిపారు. బాలికల విద్య, భద్రత, హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.
అనంతరం బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేస్తామని సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలో బాల్య వివాహాలకు తావులేకుండా ప్రజల్లో నిరంతరం అవగాహన కల్పించాలని నిర్ణయించారు.





## కాటేపల్లిలో ప్రత్యేక గ్రామసభ

**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 02 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని సర్పంచ్ మహాదేవి శివకుమార్ పటేల్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం పేరు మార్పు, పని దినాలు, ఉపాధి హామీ పథకంలో చేపట్టాల్సిన పనులపై టెక్నికల్ అసిస్టెంట్ సతీష్ తెలిపారు. గ్రామ సమస్యలపై చర్చించారు. ఉపాధి హామీలు చేపట్టాల్సిన పనులు, శాశ్వత విద్యుత్తు లైన్మెన్ ఏర్పాటు చేయాలని చేసినట్లు పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలప్రసాద్, వార్డు సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కబడ్డీ పోటీలకు కామారెడ్డి జట్లు..

### క్రీడాకారులకు దాతల ఆర్థిక సహాయం.. అసోసియేషన్ సభ్యుల ప్రోత్సాహం



**కామారెడ్డి జిల్లా ప్రదినిది అక్టోబర్ 2 (జనంసాక్షి)** రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు కామారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్‌కు చెందిన బాలుర, బాలికల జట్లు బయలుదేరాయి. జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటుతూ కామారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అసోసియేషన్ ప్రతినిధులు ఆకాంక్షించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పలువురు దాతలు ఆర్థిక సహకారం అందించారు.కామారెడ్డి డిస్ట్రిక్ట్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్. రాజు ఆధ్వర్యంలో చైర్మన్ జి. భాస్కర్, ప్రెసిడెంట్ బి. భాస్కర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, ట్రెజరర్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ పి. జగదీశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్. నగేష్‌తో పాటు అసోసియేషన్ కమిటీ సభ్యులు, జట్ల మేనేజర్ సీహెచ్. శ్రీనివాస్, కోచ్‌లు సీహెచ్. సంధ్య, గోపి, గణేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలుర జట్టుకు స్పోర్ట్స్ డేస్ దాత ఏ. శ్యామ్ రావు, బాలికల జట్టుకు కే. రాజలింగం ఏటీ ఆర్థిక సహకారం అందించారు. అలాగే ఇరు జట్ల ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఎన్. శ్రీనివాస్ రెడ్డి రూ. 5,000 అందజేశారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి

**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 02 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ చౌరస్తాలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు సర్వగల్ల రవీందర్ మాట్లాడుతూ... స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ తన జీవితాన్ని త్యాగం చేశారని తెలిపారు. సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రపంచానికి చాటిన మహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బలరాం, జిల్లా యువసేన అధ్యక్షుడు రాజు, జుక్కల్ నియోజకవర్గ ఇన్చార్జి యాదవ్, మండల ఉపాధ్యక్షుడు శ్రీమాన్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**కమ్మర్పల్లి అక్టోబర్ 2(జనంసాక్షి)** మండలంలోని అన్ని గ్రామలలో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో శుక్రవారం రోజున మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండలంలోని ఉప్లూర్ గ్రామంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జయంతి వేడుకలలో పాల్గొన గ్రామ సర్పంచ్ ఏనుగుందుల శైలెందేర్ మాట్లాడుతూ సత్యాగ్రహం మార్గన్నీ కనిపెట్టిన వ్యక్తి మహాత్మా గాంధీజీ తప్పును ఆయుధంతో కాదు శాంతియుతంగా నిరాహార దీక్ష తో సహాయ నిరాకరణతో ఎదిరించి విజయం సాధించవచ్చని నిరూపించిన వ్యక్తి గాంధీజీ అని కొనియాడారు.ఆయన ఆశయాలను అనుసరిస్తూ మనమందరము ముందుకు సాగాలని అన్నారు.నేటి యువత మహాత్మా గాంధీ జీవిత చరిత్ర ను తెలుసుకొని ఆయన నమ్మిన సిద్ధాంతలు సత్యం,అహింస మార్గం అనుసరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సౌందర్య, ఏఈఓ రమేష్, ఏఎన్ఎం అరుణ,వార్డ్ సభ్యులు దాసరి రాకేష్, అవారి సురేష్,ఆరపేట అంజిత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ నరేష్,అంగన్వాడి టీచర్స్ మహిళా సంఘాల విఓఏ లు ఆశ వర్కర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్య భద్రత కోసం రోడ్డెక్కిన వర్కింగ్ జర్నలిస్టులు

◆క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలి
◆పోస్ట్‌కార్డులతో ప్రభుత్వానికి విజ్ఞప్తి



రాజన్న సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 02 (జనంసాక్షి); అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం వెంటనే క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు మంజూరు చేసి, వారికి మెరుగైన వైద్య భద్రత కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143), తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా ఆధ్వర్యంలో శుక్రవారం సిరిసిల్లలో పోస్ట్‌కార్డు ఉద్యమం నిర్వహించారు.జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని సిరిసిల్ల పట్టణంలోని గాంధీ విగ్రహానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విగ్రహం ఎదుట జర్నలిస్టులకు హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని నినాదాలు చేశారు. జర్నలిస్టులు, వారి కుటుంబాల వైద్య అవసరాలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని కోరారు. అనంతరం జర్నలిస్టులు సిరిసిల్ల హెడ్ పోస్టాఫీసుకు చేరుకుని ప్రత్యేకంగా పోస్ట్‌కార్డులపై తమ డిమాండ్‌ను వ్యక్తపరిచారు. "అర్హులైన జర్నలిస్టులందరికీ క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి" అనే ప్రధాన డిమాండ్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డులను పంపించారు. జర్నలిస్టులు విధి నిర్వహణలో ఎదుర్కొనే ఒత్తిళ్లు, ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని వారి ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఎలాంటి నగదు చెల్లింపులు లేకుండా ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందే విధంగా క్యాష్‌లెస్ హెల్త్ కార్డు సదుపాయాన్ని త్వరితగతిన అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య భద్రత అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు, అలాగే జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సంక్షేమ అంశాలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సామల గట్టు, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ రెడ్డి, అనిల్ రావు, పరశురాం, కంటాల విజయ్,పట్టణ అధ్యక్షుడు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి రఘువీర్, మల్లిక్,కాశీ, తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ,ఫహద్ పాషా,ఇమ్రాన్,నయీం, బాలరాజు,బాబు,శ్రీనాథ్ రావు,సలీం,నాగరాజు, అస్లాం, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల హక్కుల కోసం గాంధీ విగ్రహం వద్ద నిరసన

చట్టపరమైన సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న తరహాలో హెల్త్ కార్డులు మంజూరు చేసి క్యాష్‌లెస్ వైద్య చికిత్స అందించాలని టీయూడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు గాండ్ల సంపత్, ఎండి షుకూర్, సంయుక్త కార్యదర్శి దాడి సంపత్ కోశాధికారి గాజుల వెంకటేష్, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి యూ.రవీందర్, సీనియర్ నాయకులు కె. విజయందర్ రెడ్డి, అనుబంధ కమిటీ ల రాష్ట్ర నాయకులు ఈద మధుకర్, ఎన్ మహేంద్రా చారి, జిల్లా కార్య వర్గ సభ్యులు జన్నారం శ్రీనివాస్, బుర్ర పరశురాం గౌడ్, కె. గంగరాజు, ఎలిగేటి శ్రీనివాస్, కె.వేణు గోపాల్, బుర్ర తిరుపతి, కంకణాల రఘు, రేగుల నర్సింగం, సిరిసిల్ల అనిల్ కుమార్, బి. సదానందం, అజ్గర్ హుస్సేన్, ఎంఏ అసద్, వి. సదానందం, శంకరపట్నం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జక్కోజు రమేష్, జిల్లా అనుబంధ కమిటీల నాయకులు జక్కుల సుమ, బి. సతీష్, లతో పాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



## గాంధీజీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

**సిరిసిల్ల టౌన్ అక్టోబర్ 2 (జనంసాక్షి )**

రాజన్న సిరిసిల్ల సాయిబీ సమితి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోడం నారాయణ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి వెంగళ లక్ష్మణ్ కార్యనిర్వహణలో రాజన్న సిరిసిల్ల జిల్లా సాహితీ సమితి మహాత్మా గాంధీ జయంతి, లాల్ బహాద్దూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీకి శాస్త్రికి నివాళులర్పించిన పిమ్మట కోడం నారాయణ తన కవితను ఆలపించారు. వెంగళ లక్ష్మణ్ స్వాగతం ఉపన్యాసం పలికి తన పాటను ఆలాపించారు. ఇందులో సీనియర్ సిటిజన్ అధ్యక్షులు చేపూరి బుచ్చయ్య, ఉపాధ్యక్షులు ఏనుగుల ఎల్లయ్య ,అంకారపు జ్ఞానవ మొదలైన వారు పాల్గొన్నారు.



## అడ్డబోర్ తండాలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

రుద్రంగి, అక్టోబర్ 2( జనం సాక్షి)

రుద్రంగి మండల కేంద్రంలోని అడ్డబోర్ తండా గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ మంజుల రాజు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మంజుల రాజు మాట్లాడుతూ.. స్వరాజ్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ, అహింసా మార్గంలో నడిచి గాంధీ ఆశయాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. జీవహింస చేయరాదని, శాంతి మార్గాన్నే అనుసరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.గ్రామసభలో ఉపాధి హామీ పథకంపై చర్చ వీబీజీ రామ్ చట్టంలో భాగంగా ఉపాధి హామీ పథకం ఆవశ్యకతపై గ్రామసభ సమావేశంలో చర్చించారు.

## మహాత్మా గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం

జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే



నేటి యువత గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను అనుసరిస్తూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని సూచించారు. గాంధీజీ నమ్మిన సిద్ధాంతాలు, విలువలను నిబద్ధతతో ఆచరించడం వల్లే ఆయన కీర్తి, ప్రతిష్టలు ప్రపంచవ్యాప్తంగా చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్ఐలు సురేష్, రమేష్, సీఐలు మొగిలి, మధుకర్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**మల్లాపూర్, అక్టోబర్ 2:(జనంసాక్షి )**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మల్లాపూర్‌లో అన్ని గ్రా మ లలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్ లు మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని సూచించారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీజీ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటం, ఆయన పాటించిన అహింసా మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించి గాంధీజీ ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వీబీ జీ రామ్ జీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు వాడు సభ్యులు అధికారులు పాల్గొన్నారు.



# 8వ కాలనీలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**యైటింక్లైన్ కాలనీ, (జనంసాక్షి)అక్టోబర్ 2:**

8వ కాలనీలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరెడ్డి హాజరై గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మారెల్లి రాజిరెడ్డి మాట్లాడుతూ.. అక్టోబర్ 2న జాతిపిత మహాత్మా గాంధీ జయంతితో పాటు భారత మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని కూడా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సత్యం, అహింసను ఆయుధాలుగా చేసుకుని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గాంధీజీ చేసిన పోరాటం భారత స్వాతంత్ర్య సాధనలో కీలక పాత్ర పోషించిందన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు."సత్యమే దేవుడు", "అహింసే అత్యంత గొప్ప శక్తి" అనే గాంధీజీ ఆలోచనలు నేటికీ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని రాజిరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ కార్పొరేటర్ అనుము రాములు, మాజీ కొండగట్టు డైరెక్టర్ జక్కుల దామోదర్, 15వ డివిజన్ ఇన్‌చార్జి బత్తిని శ్రీనివాస్, ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు మెరుగు రాజేష్, డివిజన్ అధ్యక్షుడు మార్కరాజు, ఇరికి మహేష్, 8వ కాలనీ పట్టణ సోషల్ మీడియా ఇన్‌చార్జి మేకల అజయ్, అవినాష్, పూజారి రాకేష్, బొల్లం రాజు, కొమ్ము ఓదేలు, తాటిపల్లి దేవయ్య, రాజు, సిరికొండ అక్షయ్, రవితేజ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## వార్డు అభివృద్ధికి నిరంతర కృషి

**సుల్తానాబాద్,అక్టోబర్ 02(జనంసాక్షి) :**
మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో, విడతల వారీగా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు కౌన్సిలర్ అమిరిశెట్టి శ్రావణి రాకేష్ తెలిపారు. విద్యుత్ సరఫరా లో తరచూ అంతరాయం ఏర్పడడం విద్యుత్ బల్బులు, ఫ్యాన్లు తదితర విద్యుత్ మోటార్లు తక్కువ వోల్టేజ్ తొ నడవడం వంటి సమస్యలను గుర్తించి శుక్రవారం వోల్టేజ్ సమస్య లేకుండా నూతన వైర్లను, తదితర పరికరాలను చింతకుంట విజయరమణా రావు, తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారము తొ ఏర్పాటు చేయించి వార్డు ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయించడం జరిగిందని కౌన్సిలర్ అమిరిశెట్టి శ్రావణి – రాకేష్ తెలిపారు. మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ కి మున్సిపల్ కమిషనర్ టి రమేష్ కు శ్రావణి రాకేష్ కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు అమిరిశెట్టి తిరుపతి, నయీమ్, దొడ్ల సందీప్, చైతన్య, రఘుపతి పాల్గొన్నారు.

### వెలిచాలలో ఘనంగా 'స్వచ్ఛతా హి సేవా' కార్యక్రమం



**రామడుగు(జనంసాక్షి):**
స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా వెలిచాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో"ఏక్ దిన్ ఏక్ గంట ఏక్‌సాత్" పారిశుధ్య కార్యక్రమాన్ని వెలిచాల గ్రామపంచాయతీ 9వ వార్డు పోచమ్మవాడలో నిర్వహించారు. అనంతరం మహిళలు, యువకులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించి ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వీర్ల నర్సింగరావు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### పవిత్ర కాశీ మట్టితో కోటిలింగాల తయారీ..

**గోదావరిఖని, జనంసాక్షి :**



పవిత్ర కాశీ నుంచి తీసుకువచ్చిన మట్టితో గోదావరిఖని జీఎం కాలనీలోని శ్రీసంజీవ ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం కోటిలింగాల తయారీ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పవిత్ర మట్టితో శివలింగాలను తయారు చేశారు.పారిశ్రామిక ప్రాంతంలోని పెద్దపల్లి జిల్లా పరిధిలో ఉన్న వివిధ దేవాలయాలకు కోటిలింగాల తయారీ కోసం కాశీ నుంచి తీసుకువచ్చిన పవిత్ర మట్టిని పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు, సామూహికంగా కోటిలింగాల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.పారిశ్రామిక ప్రాంతంలోని మహిళా భక్తులు, శివభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కోటిలింగాల తయారీలో భాగస్వాములు కావాలని కోరారు.భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షులు గుండెబోయిన వెంకన్న, శోభ, విజయలక్ష్మి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## దళిత యువకుడు చిలుక ఉదయ్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసిపేట శివాజీ**

**సుల్తానాబాద్,అక్టోబర్ 02(జనంసాక్షి) :**
మధ్యాహ్నం 12 గంటలకు సుల్తానాబాద్ మండల కేంద్రంలో దళిత యువకుడు చిలుక ఉదయ్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసిపేట శివాజీ డిమాండ్ చేశారు కరీంనగర్ పల్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితుడు చిలుక ఉదయ్‌ను బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసిపేట శివాజీ, కరీంనగర్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్,సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ పరామర్శించి,దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.అనంతరం సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్ సీఐని కలిసి ఉదయ్‌పై జరిగిన దాడి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ, ఈ ఘటనలో ఇప్పటికే కొంతమంది నిందితులను అరెస్ట్ చేసినప్పటికీ, దాడికి పాల్పడిన మిగతా నిందితులను కూడా సాధ్యమైనంత త్వరగా అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితుడికి న్యాయం జరిగేలా పోలీసులు చర్యలు చేపట్టాలని కోరారు.మిగతా నిందితులను త్వరగా అరెస్ట్ చేయని పక్షంలో కమిషనరేట్ ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.దళితులపై దాడులు జరిగితే భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా చూస్తూ ఊరుకోదని, బాధితులకు అండగా నిలిచి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని కాసిపేట శివాజీ తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి లత,మండల ప్రధాన కార్యదర్శులు కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్,ఎనగందుల ఎల్లయ్య, మల్క భాగ్యలక్ష్మి,దాసరి వెంకటేష్,కొమ్మిడి రాజేందర్ రెడ్డి,వడ్లకొండ శశివర్ధన్,దాసరి పూర్ణ చందర్,ఈర్ల ప్రశాంత్,పోలం వేణు,తదితరులు పాల్గొన్నారు.

### నీటి సమస్యను పరిష్కరించాలని మల్యాల సంజీవ్ గౌడ్

**- స్పందించి సమస్యను పరిష్కరించిన ఎంపీడీవో**



**సుల్తానాబాద్, అక్టోబర్ 02(జనంసాక్షి) :**
మండలం లోని,రేగడి మద్దికుంట దుబ్బపల్లి గ్రామంలో, గత నాలుగు రోజుల క్రితం ఓ వ్యక్తి నీరు తాగేందుకు వెళ్లగా, నీటిలో పురుగులు కనిపించడంతో స్థానిక ఎంపీడీవో, గ్రామ కార్యదర్శి దృష్టికి సమస్యను తీసుకెళ్లారు.ఈ విషయాన్ని బీసీ జాతీయ విద్యార్థి సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మల్యాల సంజీవ్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా,ఆయన సకాలంలో స్పందించారు. వెంటనే సుల్తానాబాద్ మండల ఎంపీడీవోతో పాటు రేగడి మద్దికుంట దుబ్బపల్లి గ్రామ కార్యదర్శితో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు.దీంతో గ్రామంలో నీటి సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు మల్యాల సంజీవ్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేసినందుకు గాను,మల్యాలసంజీవున్,గ్రామస్తులు అభినందించారు.





## గాంధీ జయంతి పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు

**పెద్దపల్లి,అక్టోబర్ 02(జనంసాక్షి) :**
జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లిలో మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గాల ద్వారా దేశ స్వాతంత్ర్య సాధనలో కీలక పాత్ర పోషించారని అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలు నేటి సమాజానికి కూడా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందించేందుకు కృషి చేయాలని దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్,కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, ఐరెడ్డి వెంకటరెడ్డి, రాంరెడ్డి, మల్లేష్, దేవయ్య, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు గుణపతి, మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు, నూనేటి సంపత్ యాదవ్, మాజీ పాక్స్ చైర్మన్ జూపల్లి సందీప్, టీఆర్ఎస్ నాయకులు తీగల సదయ్య,సత్యేంద్ర రాములు, బాలసాని ఈశ్వర్ గౌడ్,పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, మధు, ధర్మపురి, శ్రీకాంత్, కుక్క మనోజ్, నాయకులు ఉన్నారు.

## గాయత్రి జూనియర్ కళాశాలలో ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

**పెద్దపల్లి,అక్టోబర్ 02 (జనంసాక్షి) :**



తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టి ఓ ఎస్ ఎస్) విద్యా సంవత్సరం 2026--27,సైన్స్ మరియు ఆర్ట్స్ విభాగంలో ఓపెన్ ఇంటర్ చేయాలనుకునే విద్యార్థులకు సువర్ణావకాశం!విద్యను కొనసాగించాలనుకునే విద్యార్థులు, గ్రూప్ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు, ఉద్యోగస్తులు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టి ఓ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో ఓపెన్ ఇంటర్ (సైన్స్అండ్ ఆర్ట్స్ ) కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చు.ఈ సర్టిఫికేట్ ద్వారా లభించే ప్రయోజనాలు:ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల్లోని వివిధ ఉద్యోగాలకు అర్హత.– 1)ఉద్యోగ ప్రమోషన్లకు ఉపయోగకరం.2– డిగ్రీ మరియు ఇతర ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశానికి చెల్లుబాటు.
– అడ్మిషన్లకు చివరి తేదీ : 12-10-2026 మరిన్ని వివరాలకు సంప్రదించండి:గాయత్రీ జూనియర్ కళాశాల క్రిస్టియన్ కాలనీ, పెద్దపల్లి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. మీ అడ్మిషన్ కోసం వెంటనే సంప్రదించండి.
**సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 98 49925586.**

## కుర్మ పల్లె లో గ్రామ సభ

**పెద్దపల్లి రూరల్,అక్టోబర్ 02(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం కుర్మ పల్లె గ్రామంలో శుక్రవారం గాంధీ జయంతి పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ గొర్రె లక్ష్మి-రాయ లింగు యాదవ్,పాలకవర్గం,అధికారులు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో పీపుల్స్ ప్లాన్ క్యాంపైన్, (జి పి డి పి)16 వ ఆర్థిక సంఘం వినియోగం, బాల్య వివాహాల నిర్మూలన,నాశ ముక్త్ సమాజం,ఎల్నినో, వికసిత్ భారత్ గ్యారెంటీ రోజుగా అజవిక మిషన్ గ్రామీన్(వి బి జి )(రామ్ జి ) గ్రామ పంచాయతీ ప్రణాళికలు గ్రామ ప్రణాళికలు,జలసిరి జలసంరక్షణ అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొర్రె లక్ష్మి-రాయ లింగు యాదవ్,ఉప సర్పంచ్ బీటి అశోక్ యాదవ్,పంచాయతీ కార్యదర్శి రజిత,వ్యవసాయ అధికారి శ్రీనాథ్ ,మండల వ్యవసాయ అధికారి,పాలకవర్గసభ్యులు,గ్రామ ప్రజలు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఘనంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం

**కరీంనగర్,క్రైమ్ అక్టోబర్ 2 ( జనంసాక్షి ) :** స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించు కుని లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాన్ని శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారికి రక్తం అందించి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముం దుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజంలో స్వచ్ఛంద రక్తదానం యొక్క ప్రాముఖ్యతపై ప్రజల్లో చైతన్యం, అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో లయన్స్ క్లబ్ సభ్యులు అత్యంత ఉత్సాహంతో చురుకుగా పాల్గొని తమ సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు, సభ్యులు చిదుర సురేష్, పెద్ది విద్యాసాగర్, కోల అన్నారెడ్డి, సైనేని నరేందర్, అలగండుల మునిందర్, ఐత సురజ్, బట్టు వినోద్, మెతుకు చైతన్య, ముక్క శరత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.?సమాజ శ్రేయస్సు కోసం ముందుకు వచ్చి రక్తదానం చేసిన దాతలకు, కార్యక్రమ విజయవంతానికి కృషి చేసిన లయన్స్ క్లబ్ సభ్యులకు, రెడ్ క్రాస్ సిబ్బందికి లయన్స్ క్లబ్ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సమాజ సేవయే పరమావధిగా ఇటువంటి మానవతా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



# గాగిరెడ్డిపల్లెలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**చిగురుమామిడి అక్టోబర్ 2(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ సన్నిల్ల కవిత అధ్యక్షతన జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ ఆవరణంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ప్రత్యేక అధికారి చత్రునాయక్, ఎంపీడీఓ రామ్మోహన్ చారి,ఎంపీఓ కిరణ్ కుమార్,మండల వ్యవసాయ అధికారి తాటిపల్లి పున్నం చందర్ రెడ్డి,ఎస్సై జగదీశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మహాత్మా గాంధీ ఆశయాలు,అహింసా మార్గం, సత్యాగ్రహం,స్వాతంత్ర పోరాటంలో ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస,శాంతి,ధర్మం, సమానత్వం అనే మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వీబీ-జీ రామ్ జీ పథకం గురించి వివరిస్తూ,గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు,గ్రామీణ ప్రజల జీవనోపాధి,అభివృద్ధి లక్ష్యాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి,వార్డు సభ్యులు వెంకటేశం గౌడ్, మంద శ్రీనివాస్,మానస, సురేష్,అన్నవేణి శ్రీనివాస్, పాక్స్ డైరెక్టర్ పరుశరాములు, పంచాయతీ కార్యదర్శి సంపత్,ఏఈఓ సతీష్, యువజన నాయకులు, మహిళలు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వాలు పనిచేయాలి

### - ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ కొలిపాక శ్రీనివాస్

**పెద్దపల్లి,అక్టోబర్ 02(జనంసాక్షి) :** మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింసా మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ కొలిపాక శ్రీనివాస్ అన్నారు. గాంధీజీ 157వ జయంతి సందర్భంగా శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ చేసిన సేవలు చిరస్మరణీయమని, సత్యం, అహింస, సత్యాగ్రహం సిద్ధాంతాలతో ప్రజలను ఏకం చేశారని అన్నారు. గాంధీజీ కలలు కన్న భారతదేశంలో పేదలు, రైతులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాలకు సమాన అవకాశాలు, గౌరవం లభించాలని ఆకాంక్షించారని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కొలిపాక శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని, పేదరిక నిర్మూలన, గ్రామాల అభివృద్ధి, విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం, స్వచ్ఛత, సామాజిక సమానత్వం సాధించే దిశగా ప్రభుత్వాలు పనిచేయాలని కోరారు. యువత గాంధీజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సత్యం, అహింస, సేవా భావాలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్‌కుమార్, కౌన్సిలర్ కొలిపాక సంపత్, కుక్క అశోక్, కుక్క కనకరాజు, ఎండీ షఫీ, నూనె వెంకటేష్, కుక్క అభినవ్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.





# మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శం

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**○ గాంధీ ఆదర్శాలను భావితరాలకు అందించాలి**

**○ గాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి,అక్టోబర్ 02(జనంసాక్షి) :** మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ నేటి సమాజంలో మనందరం తొందరగా ఫలితాలు రావాలని ఆశిస్తున్నామని , గాంధీ జీవితంలో ఎప్పుడు షార్ట్ కట్స్ వెతుక్కోలేదని, న్యాయబద్ధంగా ఓపికతో పోరాడుతూ అనేక విజయాలు సాధించారని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా జరిగిన క్విట్ ఇండియా, విదేశీ వస్త్రాల బహిష్కరణ మొదలగు ఉద్యమాలు ఒక్కరోజులో వచ్చినవి కావని, గాంధీ మహనీయులు ప్రతి రోజూ నమ్మిన సిద్ధాంతం ప్రకారం నిరంతరాయంగా చేసిన కృషి ఫలితంగా ఉద్యమాలు సఫలీకృతం అయ్యాయని, ఒక్కరోజులో ఫలితం రాలేదని పేర్కొన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ జైలు శిక్ష అనుభవించడం వంటి అనేక కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, లక్ష్యాన్ని సిద్ధాంతాన్ని మరిచిపోకుండా పోరాటం సాగించారని, దాని వల్ల ఆశించిన ఫలితం లభించి మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని, దీనిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, నిరంతరాయంగా లక్ష్యం కోసం శ్రమిస్తే ఫలితం లభిస్తుందని తెలిపారు. మన నిత్య జీవితంలో అనేక ఒత్తిడులు వస్తాయని,అటువంటి అవరోధాలను ఎదుర్కొంటూ మన లక్ష్యాల సాధనకు నిరంతరాయంగా శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏఓ బండి ప్రకాష్, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# నూతన మీడియా కమిషన్ రక్షణ చట్టం తెవాలి

### - టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లవర్జుల వంశీ విద్యానంద్,నారాయణదాసు అశోక్

### - జర్నలిస్టులకు ఉచిత వైద్యం,ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి -నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన.. వినతి పత్రాల అందజేత

**పెద్దపల్లి,అక్టోబర్ 02(జనంసాక్షి) :** ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ -ఐజేయూ జాతీయ కార్యవర్గ సమావేశం తీసుకున్న కీలక నిర్ణయం మేరకు,మహాత్మా గాంధీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని టీయూడబ్ల్యూజే-ఐజేయూ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పాత్రికేయుల డిమాండ్ల దినం కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో నిరంతరం వార్తల సేకరణ కోసం కష్టపడే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని,వారి హక్కులను సమర్థవంతంగా పరిరక్షించాలని కోరుతూ ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా జిల్లా కేంద్రంలోని గాంధీజీ విగ్రహానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి,నివాళు లర్పించారు. అనంతరం సమాజం కోసం ప్రాణాలు అర్పించిన అమర జర్నలిస్టుల స్మార కార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. జర్నలిస్టుల హక్కులు మరియు భద్రతను తక్షణమే కాపాడాలంటూ పాత్రికేయులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకుని సంబంధిత అధికారులకు తమ డిమాండ్లతో కూడిన సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా టీయూ డబ్ల్యూజే- ఐజేయూ జిల్లా అధ్యక్షులు మల్లవర్జుల వంశీ విద్యానంద్,జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ మాట్లాడుతూ ప్రజా స్వామ్యానికి నాల్గవ స్తంభమైన పత్రికారంగం, మీడియా సిబ్బంది రక్షణ కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రంగంలోకి దిగి రక్షణ చర్యలు తీసుకోవాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. సాంకేతికత వేగంగా విస్తరిస్తున్న నేటి డిజిటల్ యు గానికి అనుగుణంగా నూతన సమగ్ర మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై పెరుగుతున్న భౌతిక దాడులను సమర్థవంతంగా అరికట్టేందుకు పటిష్టమైన ప్రత్యేక కేంద్ర రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని కోరారు. కొత్తగా అమల్లోకి తెచ్చిన కార్మిక కోడ్ల వల్ల నష్టపోయిన 1955, 1958 నాటి చట్టబద్ధ రక్షణలను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. దాదాపు రెండు దశాబ్దాలుగా నిలిచిపోయిన వేతన సవరణలను దృష్టిలో ఉంచుకుని,ప్రింట్, ఎలక్ట్రానిక్,డిజిటల్ రంగాల్లో పనిచేస్తున్న అన్ని విభాగాల మీడియా ఉద్యోగులకు వర్తించేలా నూతన వేతన మండలిని తక్షణమే ఏర్పాటు చేయాల డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన స్పష్టమైన హామీ మేరకు జర్నలిస్టులకు ఇళ్ళు,ఇళ్ల స్థలాల సమస్యను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే ప్రింట్,ఎలక్ట్రానిక్,డిజిటల్ మీడియా జర్నలిస్టులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా నగదు రహిత వైద్య సేవలు అందించేందుకు వీలుగా హెల్త్ కార్డులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే పాత్రికేయులందరికీ ఆర్టీసీ బస్సులలో పూర్తి ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. రైల్వే పాసులను పునరుద్ధరించాలని కోరారు. జర్నలిస్టుల సుదీర్ఘకాల డిమాండ్లను వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో జిల్లావ్యాప్తంగా శాంతియుత పద్ధతిలో పెద్ద ఎత్తున పోరాటాలు,ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే-ఐజేయూ కు చెందిన ప్రింట్,ఎలక్ట్రానిక్,డిజిటల్ మీడియాకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు, నియోజకవర్గ,మండల స్థాయి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ట్రస్మా రాయికల్ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**..ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి..**

**ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు..**

**రాయికల్, అక్టోబర్ 2 జనం సాక్షి :** తెలంగాణ ప్రభుత్వ ఆమోదిత ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ట్రస్మా రాయికల్ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. శుక్రవారం రాయికల్ పట్టణంలోని ఆర్.ఆర్. గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా బాలె శేఖర్, గౌరవ సలహాదారుగా మచ్చ గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా జూపల్లి వేణుగోపాలరావు, కోశాధికారిగా దేశవేని జనార్ధన్, ఉపాధ్యక్షులుగా కైరం సత్యం గౌడ్, సంయుక్త కార్యదర్శిగా మెట్టపల్లి మహేష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా అత్తినేని శంకర్, ఇసాక్ అబ్రహం, సత్యనారాయణ, తిరుపతి, ఆఫీస్, సాదిక్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియను ట్రస్మా జగిత్యాల జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి మహదేవ్, గౌరవ అధ్యక్షులు బోగ రవి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల రాజేష్, జగిత్యాల పట్టణ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, కోశాధికారి రవీందర్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో సజావుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని, మండల వారీగా ఏ సమస్యలున్న పరిష్కరించడానికి ముందుంటామన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు యాదగిరితో పాటు పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.

## జర్నలిస్టుల హక్కుల కోసం
# గాంధీ విగ్రహం వద్ద నిరసన

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 6 డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి**

**తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ నేతలు**



**హుజూరాబాద్, అక్టోబర్ 2 (జనంసాక్షి):** దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ (టీయూడబ్ల్యూజే) అధ్యక్ష, కార్యదర్శులు కాయిత రాములు, కామని రవీందర్ మండిపడ్డారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు గాంధీ జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట పాత్రికేయులు శాంతియుత నిరసన చేపట్టారు. అనంతరం తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహసీల్దార్ నరేందర్‌కు అందజేశారు.?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఇటీవల బెంగళూరులో నిర్వహించిన ఐజేయూ జాతీయ కార్యవర్గ సమావేశంలో దేశవ్యాప్త జర్నలిస్టుల సమస్యలపై విస్తృతంగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. మీడియా రంగాన్ని పట్టిపీడిస్తున్న సమస్యల పరిష్కారానికి వెంటనే నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉన్న మీడియా సిబ్బందికి పూర్తి రక్షణ కల్పించేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలని, రద్దు చేసిన చట్టాల స్థానంలో జర్నలిస్టుల చట్టబద్ధ హక్కులను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పాత్రికేయుల వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం తక్షణమే నూతన వేజ్ బోర్డును ప్రకటించాలని, గతంలో నిలిపివేసిన రైల్వే రాయితీ పాసులను వెంటనే పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. ?రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పూర్తిస్థాయి క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు అందజేసి వైద్య భరోసా కల్పించాలని వారు డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛ పరిరక్షణతో పాటు మీడియా వర్కింగ్ జర్నలిస్టుల సామాజిక, ఆర్థిక భద్రతకు ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టాలని హెచ్చరించారు.
?ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ, మండల పరిధిలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## జంగపల్లిలో వికసిత్ భారత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక గ్రామసభ

**గన్నేరువరం, అక్టోబర్ 02 (జనంసాక్షి):** గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామంలో శుక్రవారం వికసిత్ భారత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి ప్రాధాన్యత, నీటిని పొదుపు చేసే విధానం, వర్షపు నీటిని వృధా కాకుండా ఇంకుడు గుంతలు నిర్మించి భూగర్భ జలాలను పెంచాలని అవగాహన కల్పించారు. గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తాడూరి కరుణశ్రీ వెంకటరమణారెడ్డి,ఉప సర్పంచ్ మాంకాళి ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఇరిగేషన్ ఏఈ సింధుజ, వార్డు సభ్యులు అంజయ్య, లచ్చవ్వ, అంగన్ వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, జూనియర్ లైన్ మెన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ముస్తాపనగర్‌లో ఘనంగా గాంధీ జయంతి గ్రామసభ..



**గంభీరావుపేట అక్టోబర్ 2 జనంసాక్షి** మండలంలోని ముస్తాపనగర్ గ్రామంలో గాంధీ జయంతి వేడుకలను సర్పంచ్ పందుగ సుకన్య దేవయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన గ్రామసభలో ఉపాధి హామీ పనులు, ఇతర గ్రామ సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివంది దేవేందర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లయ్య, ఏఎన్ఎం జ్యోతి, ఆశా వర్కర్ సప్న, మహిళలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**చొప్పదండి, అక్టోబర్ 2 (జనం సాక్షి):** చొప్పదండి మండలంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన వేడుకలలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత– శ్రీనివాస్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చొప్పదండి మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు హాజరై గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశానికి స్వాతంత్ర్యం ఇవ్వడానికి అహింసతోని సాధించిన తీరు అభినందనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పెరుమళ్ళ మానస –గంగయ్య, కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షుడు గుర్రం సుజిత్ రెడ్డి, కౌన్సిలర్లు రాజశేఖర్, చొప్పదండి మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు మరియు సభ్యులు పాల్గొన్నారు.





## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**గంభీరావుపేట, అక్టోబర్ 2, జనంసాక్షి:** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సాగౌడ్ నేతృత్వంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.సర్పంచ్ మల్లు గారి పద్మ మాట్లాడుతూ గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, ఈఓ వినీల్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎఫ్ జాతీయ సదస్సును విజయవంతం చేయాలి

**గంభీరావుపేట మండల అధ్యక్షుడు తుడుం ప్రశాంత్ మాదిగ**



**గంభీరావుపేట అక్టోబర్ 2 జనంసాక్షి,** ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హైదరాబాద్ యూనివర్సిటీలో నిర్వహించనున్న ఎంఎస్ఎఫ్ (మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్) జాతీయ సదస్సుకు మండల విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ గంభీరావుపేట మండల అధ్యక్షుడు తుడుం ప్రశాంత్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సదస్సుకు సంబంధించిన పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి బరుకుంటం తిరుపతి మాదిగ, ఎంఎస్పీ గుండెల్ని బాలరాజ్ మాదిగ, మండల కార్యదర్శి రాగాపురం వెంకటేష్, టౌన్ అధ్యక్షుడు తిరుపతి, సీనియర్ నాయకులు పరశురాములు మాదిగ, దమ్మన్నపేట అధ్యక్షుడు స్వామి మాదిగతో పాటు లక్ష్మణ్, మహేందర్, బాలరాజు, నరేష్, సంజు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

రుద్రంగి, అక్టోబర్ 2 (జనం సాక్షి) జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం, అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు పాఠశాలల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రతి పాఠశాల నుండి ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించే కార్యక్రమం చేపట్టారు.ఇందులో భాగంగా రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి ప్రతిభ పాఠశాల నుండి రమేష్, రజిత ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు హరినాథ్ రాజు, కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, నిర్వాహకులు తీపిరెడ్డి వెంకటరెడ్డి, ఎర్రం గంగానర్సయ్య, పడాల సురేష్ మరియు ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలిపారు.



# మనలో మార్పు వస్తేనే సమాజంలో మార్పు



**వనరుల పొదుపు నుంచి ఓటు విలువ వరకు..**
**ప్రతి పౌరుడి బాధ్యతే దేశ భవిష్యత్తుకు పునాది**
**సమాజం మారాలంటే ప్రభుత్వాలే కాదు..**
**ప్రజల ఆలోచనా విధానం కూడా మారాలి**
**కౌన్సిలర్, సామాజిక వేత్త వర్దినేని రవీందర్రావు**

హుజూరాబాద్, అక్టోబర్ 2 (జనం సాక్షి) : మార్పు కోసం ప్రభుత్వాలను ప్రశ్నించడం ఎంత అవసరమో.. మనల్ని మనం ప్రశ్నించుకోవడం కూడా అంతే అవసరమని, సమాజంలో సమస్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేయడం మాత్రమే కాకుండా, వాటి పరిష్కారంలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించినప్పుడే నిజమైన మార్పు సాధ్యమవుతుందని బీఆర్ఎస్ కౌన్సిలర్, పర్యావరణ ప్రేమికుడు, సామాజిక వేత్త వర్దినేని రవీందర్ రావు అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం వర్దినేని రవీందర్ రావు మాట్లాడుతూ...మనలో మార్పు వస్తేనే సమాజంలో మార్పు వస్తుందని, వనరుల పొదుపు నుంచి ఓటు విలువ వరకు ప్రతి పౌరుడి బాధ్యతే దేశ భవిష్యత్తుకు పునాది పడుతుందని అన్నారు. విద్యుత్ విషయంలోనూ పెద్ద మొత్తంలో వృథా జరుగుతోందన్నారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పగటి సమయంలోనూ వీధి దీపాలు వెలుగుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని అన్నారు. వీధి దీపాలకు ఆటోమేటిక్ స్విచ్ కంట్రోల్ వ్యవస్థలను ఏర్పాటు చేసి పగటి సమయంలో విద్యుత్ వృథాను అరికట్టాలి ఆయన కోరారు. అదే విధంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ తప్పనిసరిగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని కోరారు.

**నీరు ప్రాణాధారం.. నీటి వృథాను అరికట్టాలి:**

హుజూరాబాద్ మున్సిపాలిటీతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రజా వినియోగంలోని నీటి ట్యాపులకు నియంత్రణ వ్యవస్థలు ఏర్పాటు చేసి నీటి వృథాను అరికట్టాలని, ఒక చుక్క నీరు వృథా అయినా.. భవిష్యత్తులో దాని మూల్యం చెల్లించాల్సి వచ్చే ప్రమాదముందని రవీంద్రరావు అన్నారు. నీరు, విద్యుత్, ఆహారం, ఇంధనం.. ఇవేవీ అంతులేని వనరులు కావని, వాటర్, పవర్, ఫుడ్డు వృథా చేయకపోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలన్నారు. పెట్రోల్, డీజిల్ ను కూడా అవసరానికి మించి వినియోగించకుండా పొదుపు చేసుకోవాలన్నారు. వ్యక్తిగత పొదుపు దేశ వనరుల పరిరక్షణకు దోహదం చేస్తుందని ఆయన అన్నారు. ఒక పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి ప్రత్యేక సందర్భాలను కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా సామాజిక బాధ్యతకు వేదికగా మార్చుకోవాలని, ప్రతి ఒక్కరూ ఏడాదికి కనీసం ఒక మొక్క నాటాలని కోరారు. మొక్క నాటడం కంటే దానిని సంరక్షించడం మరింత ముఖ్యమని గుర్తించాలి రవీందర్ రావు అన్నారు.

**విద్య, వైద్యం అందరికీ అందుబాటులో ఉండాలి**

పేదరికం కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదని, ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఏ పేదవాడు వైద్యానికి దూరం కాకుండా ప్రభుత్వాలు మరింత బాధ్యతాయుతమైన విధానాలను అమలు చేయాల్సిన అవసరం ఉందని రవీంద్రరావు అన్నారు. సమాజం మారాలంటే ప్రభుత్వాలే కాదు.. ప్రజల ఆలోచనా విధానం కూడా మారాలని అన్నారు. సాటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు చేతనైన సహాయం చేయాలన్నారు. మనిషిగా జన్మించడం అరుదైన అవకాశమని అందుకు ప్రతిరోజూ కనీసం ఒక మంచి పని చేయాలనే సంకల్పం ప్రతి ఒక్కరిలో కలగాలన్నారు. ఒకరి ఆకలి తీర్చడం కావచ్చు..ఒక విద్యార్థికి పుస్తకం ఇవ్వడం కావచ్చు.. ప్రమాదంలో ఉన్నవారికి సహాయం చేయడం కావచ్చు.. ఒక మొక్కను కాపాడటం కావచ్చు..చిన్నదిగా కనిపించే మంచి పని కూడా సమాజంలో పెద్ద మార్పుకు కారణమవుతుందన్నారు. రాజకీయాల్లో మార్పు రావాలంటే.. ఓటరులో మార్పు రావాలి ప్రజాస్వామ్యంలో అత్యంత శక్తివంతమైన ఆయుధం ఓటు. అయితే ఓటు విలువను డబ్బుకు అమ్ముకుంటే ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించే నైతిక హక్కును మనమే బలహీన పరుచుకున్నట్టవుతుందని వర్దినేని రవీంద్రరావు అన్నారు. డబ్బు తీసుకోకుండా, ప్రలోభాలకు లొంగకుండా, సమర్థుడైన అభ్యర్థిని ఎన్నుకోవాలి. నాయకులను ప్రశ్నించే ధైర్యం ఉండాలి. ప్రజల సమస్యలను పరిష్కరించే వారిని ప్రోత్సహించాలి. రాజకీయాలు, పాలనా వ్యవస్థ పోలీసు వ్యవస్థ, అధికార యంత్రాంగం, న్యాయ వ్యవస్థ.. ఏ వ్యవస్థలోనైనా లోపాలు ఉంటే వాటిని చట్టబద్ధమైన, ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రశ్నించాలన్నారు. అదే సమయంలో మంచి అధికారులను, నిజాయితీగా పనిచేసే ప్రజాప్రతినిధులను ప్రోత్సహించాలన్నారు. రాజకీయాలు చెడిపోయాయని చెప్పడం సులభం..కానీ రాజకీయాలను మార్చే బాధ్యత మనది కూడా, డబ్బుకు ఓటు అమ్ముకోకుండా, కులం-మతం-ప్రాంతం వంటి భావోద్వేగాలకు అతీతంగా అభివృద్ధి, నిజాయితీ, ప్రజాసేవకు ప్రాధాన్యం ఇచ్చే నాయకత్వాన్ని ఎన్నుకోవాలని అభిప్రాయపడ్డారు. చివరికి మార్పు అనేది ఒకరి వల్ల వచ్చేది కాదు. ప్రతి ఇంటి నుంచి, ప్రతి వ్యక్తి నుంచి, ప్రతి చిన్న బాధ్యత. నుంచి మార్పు మొదలవుతుందని అన్నారు. ముందు మన ఆలోచనలను మార్చుకుందాం. మనలో మార్పు వస్తేనే.. సమాజంలో మార్పు వస్తుంది, సమాజం మారితేనే.. దేశం అభివృద్ధి చెందుతుందని వర్దినేని రవీంద్రరావు అభిప్రాయం వ్యక్తం చేశారు.



## సురక్షిత తాగునీరే ఆరోగ్యానికి మూలాధారం

## సర్పంచ్ రేసు రంఘు

**ముస్తాబాద్ అక్టోబర్ 2 (జనంసాక్షి)**

ముస్తాబాద్ మండలం గన్నేవారిపల్లె గ్రామంలో గ్రామీణ మంచినీటి సరఫరా (ఆర్‌డబ్ల్యుఎస్) శాఖ ఆధ్వర్యంలో జల అర్పణ్ దివస్ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాన్ని కేంద్ర ప్రభుత్వ జల జీవన్ మిషన్ పర్యవేక్షణలో సంపూర్ణ మంచినీటి సదుపాయం కలిగిన 'హర్ ఘర్ జల్' గ్రామంగా అధికారికంగా ప్రకటించారు. గ్రామంలోని అన్ని నివాస గృహాలకు వంద శాతం నల్లా కనెక్షన్ల ద్వారా స్వచ్ఛమైన, సురక్షితమైన మంచినీటిని సరఫరా చేస్తున్నట్లు ధ్రువీకరిస్తూ నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో తీర్మానాన్ని ఆమోదించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ రేసు రంఘు పంచాయతీ కార్యదర్శి ఎల్.దయానంద్ సంయుక్తంగా ధ్రువీకరణ పత్రంపై సంతకాలు చేసి తీర్మానాన్ని ఖరారు చేశారు. అనంతరం సర్పంచ్ రేసు రంఘు మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల్లో రక్షిత మంచినీటి సరఫరా మరియు స్వచ్ఛమైన తాగునీటి ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. సురక్షిత తాగునీరే ప్రజల ఆరోగ్యానికి మూలాధారమని, నీటి వృథాను అరికడుతూ జల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రతి ఇంటితో పాటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పంచాయతీ భవనం, ఆరోగ్య కేంద్రాలు, ఇతర ప్రభుత్వ భవనాలకు రక్షిత మంచినీటి కనెక్షన్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. నీటి నాణ్యత పరీక్షలు నిరంతరం నిర్వహిస్తూ, గ్రామాన్ని ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోదాటి రాజు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### చిగురుమామిడిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..

చిగురుమామిడి అక్టోబర్ 2 (జనంసాక్షి): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందే సురేష్ ఆధ్వర్యంలో జాతి పిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ సత్యం అహింస కేవలం ఈ రెండు పదాలతోనే ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలడించిన యుగ పురుషుడు,మోహన్ దాస్ కరచంద్ గాంధీ అని అన్నారు.భారత దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకు వచ్చి,ప్రపంచానికి శాంతి దూతగా,దేశానికి జాతిపితగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు మార్క రాజ్ కుమార్ గౌడ్,సర్పంచ్ ఆకావరం భవానిశివప్రసాద్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి కుత్బొద్దిన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణు,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిల్లెల్ల రమేష్,ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు పచ్చిమట్ల అజయ్,నవాబుపేట్ గ్రామ ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ పోటు మల్లారెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు వంగర మల్లేశం,జగన్,బుర్ర శ్రీనివాస్,కవ్వంపెల్లి సంజీవ్,గ్రామ శాఖ అధ్యక్షులు వంగ కనకయ్య,ఎనగందుల లక్ష్మణ్,కనవేని శివకుమార్,తెలు వెంకన్న,యువజన నాయకులు ఎనగందుల శివ,ఆకవరం సాయి,గుడిసె మల్లికార్జున్,నాయకులు దోమ తిరుపతి రెడ్డి,దెంచనోజు కిషోర్,సిరవేని సంపత్ , ముద్రవెని కుమార్,బొల్లి రమేష్,మల్యం సతీష్,వార్డు సభ్యులు పోతర్ల శివంజనేయులు, సత్యనారాయణ రెడ్డి,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డులు పంపిన టీయు డబ్ల్యూజే-టెంజు నాయకులు




ముస్తాబాద్ అక్టోబర్ 02(జనంసాక్షి ) అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం వెంటనే క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు మంజూరు చేసి, వారికి మెరుగైన వైద్య భద్రత కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టి యు డబ్ల్యు జె143, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ యూనియన్ (టి యు డబ్ల్యు జె ) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి. రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతీ సాగర్ పిలుపు మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా ఆధ్వర్యంలో శుక్రవారం సిరిసిల్లలో పోస్ట్‌కార్డుఉద్యమంనిర్వహించారు.జా తిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని సిరిసిల్ల పట్టణంలోని గాంధీ విగ్రహానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విగ్రహం ఎదుట జర్నలిస్టులకు హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని తెలిపారు. జర్నలిస్టులు, వారి కుటుంబాల వైద్య అవసరాలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని కోరారు. అనంతరం జర్నలిస్టులు సిరిసిల్ల హెడ్ పోస్టాఫీసుకు చేరుకుని ప్రత్యేకంగా పోస్ట్‌కార్డులపై తమ డిమాండ్‌ను నమోదు చేశారు. "అర్హులైన జర్నలిస్టులందరికీ క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి అనే ప్రధాన డిమాండ్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డులను పంపించారు. జర్నలిస్టులు విధి నిర్వహణలో ఎదుర్కొనే ఒత్తిళ్లు, ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని వారి ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఎలాంటి నగదు చెల్లింపులు లేకుండా ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందే విధంగా క్యాష్‌లెస్ హెల్త్ కార్డు సదుపాయాన్ని త్వరితగతిన అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య భద్రత అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు, అలాగే జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సంక్షేమ అంశాలను పరిష్కరించాలని టీయూడబ్ల్యూజేటెంజు నాయకులు కోరారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, హెల్త్ కార్డుల అంశంపై తక్షణ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సామల గట్టు, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ రెడ్డి, అనిల్ రావు, పట్టణ అధ్యక్షుడు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి రఘువీర్, మల్లిక్, తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ, బైరి బాలరాజు, మంచ బాబు,నాగరాజు వివిధ మండలాల జర్నలిస్టులు, టియుడబ్ల్యూజే టెంజు జిల్లా నాయకులు, కార్యవర్గ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు, పాల్గొన్నారు.

# ఆపదలో అతివలకు అండగా నిజామాబాద్ షీ టీం

◆మహిళలు, చిన్నారుల భద్రతకు 24 గంటలు అందుబాటులో షీ టీం
◆ఆకతాయిల వేధింపులపై ప్రత్యేక నిఘా.. 154 కేసుల నమోదు
◆416 అవగాహన కార్యక్రమాలు.. 1,027 హాట్‌స్పాట్‌ల తనిఖీలు
◆161 ఈ-పెట్టి కేసులు.. 61 కౌన్సెలింగ్‌లతో సమస్యల పరిష్కారం
◆దుర్గానవరాత్రి ఉత్సవాల్లో మహిళల రక్షణకు ప్రత్యేక బందోబస్తు




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 02 జనం సాక్షి:**
ఆపద సమయంలో అతివలకు అండగా నిజామాబాదు షి టీం బృందం 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవలందిస్తుందని ×గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలియజేశారు.నిజామాబాదు జిల్లాలో మహిళలు , చిన్నారుల భద్రతకై , రక్షణకై నిజామాబాదు జిల్లా షీ టీం బృందం అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల రక్షణకై విధులను నిర్వర్తిస్తుందని , ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఆకతాయిలు అల్లరి చేస్తూ మహిళలను వేధించిన సందర్భాలలో రెడ్ హ్యాండెడ్ గా జనవరి 2026 నుండి సెప్టెంబర్ 2026 వరకు 154 కేసులు నమోదు చేసినట్లు , షీ టీం బృందం ప్రత్యేకంగా రాత్రి సమయాలలో రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో సంచరిస్తూ మహిళలను వేధిస్తున్న వారిపై దృష్టి సారించిందని తెలిపారు.
జిల్లా వ్యాప్తంగా నిజామాబాదు షీ టీం బృందాలు యువతులకు , విద్యార్థిని విద్యార్థులకు , పని స్థలాలలో మహిళలకు ప్రత్యేకంగా 416 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరచడం జరుగుతుంది. ఈ సందర్భంగా షీ టీం బృందాల ద్వారా 161 ఈ పెట్టీ కేసుల నమోదు చేయడం జరిగిందని తెలిపారు.
షీ టీం బృందాలు జిల్లా వ్యాప్తంగా 1,027 హాట్స్పాట్ల లో తనిఖీ చేయడం జరిగింది , పలు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. షి టీం బృందం సభ్యులు చాకచక్యంగా వ్యవహరిస్తూ నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక బృందంచే మహిళలకు రక్షణగా , మహిళలు వేధింపులకు గురికాకుండా అడ్డుపడుతూ ఆకతాయిల పట్ల చట్టపరంగా వ్యవహరిస్తూ ఉందని తెలిపారు. 61 కౌన్సిలింగ్ ల ద్వారా కేసులలో పరిష్కారం చూపబడింది అని తెలిపారు. ఆపత్కాల సమయంలో నిజామాబాద్ షి టీం బృందాల ను సంప్రదించాలంటే ×8712659795× నంబర్ కు ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు. 59 గ్రామాలలో కార్యక్రమాలు నిర్వహించి మహిళల పట్ల జరిగే నేరాలపై , చైల్డ్ మ్యారేజ్ , సైబర్ నేరాలపై , సోషల్ మీడియా నేరాలపై , చిన్నారులకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై అవగాహనలు కల్పించి చైతన్యపరచడం జరిగిందని తెలియజేశారు. మహిళల సమస్యలతో దాదాపు 62 మొబైల్ ఫోన్ కాల్స్ వచ్చినట్లు వారికి తగిన సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు.మహిళలకు , చిన్నారులకు రక్షణగా నిజామాబాదు పోలీస్ వ్యవస్థ 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవలందిస్తుందని హామీ ఇచ్చారు.




## చిన్నమల్కనూర్‌లో రిటైర్డ్ హెచ్ఎం ఇంద్రారెడ్డి మృతి..

**భౌతికకాయానికి బిఆర్ఎస్ నాయకుల ఘన నివాళి..**

**చిగురుమామిడి అక్టోబర్ 02(జనంసాక్షి):**
మండలంలోని చిన్నముల్కనూర్ గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త,రిటైర్డ్ హెచ్ఎం ముప్పిడి ఇంద్రారెడ్డి ముప్పిడి జయప్రకాశ్ రెడ్డి తండ్రి అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు.ఇంద్రారెడ్డి మృతి చెందడం పట్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్యలు ఇంద్రారెడ్డి భౌతికదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంద్రారెడ్డి ఉపాధ్యాయుడిగా,ప్రధానోపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని, ఆయన మరణం విద్యా రంగానికి, గ్రామానికి తీరని లోటని కొనియాడారు.అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాంబారి భారతవ్వ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సాంబారి కొమురయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్,ఉపసర్పంచ్ పైడిపల్లి వెంకటేష్,వార్డు సభ్యులు గట్టు రేణుక,పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## జంగపల్లిలో వృద్ధుడు అదృశ్యం - కేసు నమోదు

**గన్నేరువరం, అక్టోబర్ 02 (జనంసాక్షి):**



గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామానికి చెందిన కోతి లింగయ్య వయస్సు 70 సం. ఈ నెల 30న మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటి వద్ద నుండి వెళ్లిపోయి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. మతిస్థిమితం సరిగా లేకపోవడంతో ఎక్కడికి వెళ్లాడో తెలియడం లేదని మనవడు బొజ్జ సంతోష్ తెలిపారు. కుటుంబ సభ్యులు గాలించినా ఆచూకీ లభించకపోవడంతో అక్టోబర్ 2న గన్నేరువరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వృద్ధుడి ఆచూకీ తెలిసిన వారు గన్నేరువరం పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ జి. నరేందర్ రెడ్డి కోరారు.



**ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు**

## నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు

**ముస్తాబాద్ అక్టోబర్ 02( జనం సాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్జెల రాజు మాట్లాడుతూ, మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి, సామాజిక సమానత్వం వంటి విలువలకు కట్టుబడి దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని అన్నారు. గాంధీజీ చూపిన మార్గం కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజల హక్కుల పరిరక్షణ వంటి విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని గజ్జెల రాజు అన్నారు. గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని తెలిపారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏళ్ళ బాల్ రెడ్డి మాట్లాడుతూ, మహాత్మా గాంధీ గారు భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడమే కాకుండా, సమాజంలో శాంతి, సోదరభావం, సమానత్వం నెలకొల్పేందుకు కృషి చేశారని అన్నారు. గాంధీజీ ఆలోచనలు మరియు ఆశయాలు కాంగ్రెస్ పార్టీ చారిత్రక ప్రస్థానంలో ముఖ్యమైన భాగమని పేర్కొన్నారు.సత్యం, అహింస, ప్రజాస్వామ్యం, పేదలు మరియు బలహీన వర్గాల సంక్షేమం వంటి గాంధీజీ విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఏళ్ళ బాల్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ దేశ సమైక్యత, సామాజిక సామరస్యం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు నాయకులు ,అభిమానులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

## గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

ఇల్లంతకుంట అక్టోబర్ 2( జనంసాక్షి )



జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఇల్లంతకుంటలో గాంధీజీ చిత్రపటానికి సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడి రాజు గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామప్రజలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గాంధీజీ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చేసిన సేవలను, అహింసా సిద్ధాంతాన్ని స్మరించుకున్నారు. ఆయన చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ మామిడి రాజు, ఉపసర్పంచ్ మూగు రాజు శర్మ,వార్డు సభ్యులు శ్రీకాంత్,దీపిక రవితేజ, శ్రీలత సురేష్, మామిడి శ్రీనివాస్,చేరాల వంశీ,యువజన సంఘల మాజీ అధ్యక్షుడు అమర్,ఉప్పల వేణు బోనగిరి రమేష్, నార్ల రాంకిషన్, కొట్టె వెంకన్న,సత్యం, గోపాల్ ఎల్లయ్య, హైదర్, జమాల్,నాయకులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## వెల్జీపురంలో విబ్ -జి రామ్ -జి ప్రత్యేక గ్రామసభ

**ఇల్లంతకుంట అక్టోబర్ 02 (జనంసాక్షి )**



గాంధీ జయంతి సందర్భంగా వెల్జీపురం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో విబ్ -జి రామ్ -జి (ఉపాధి హామీ) పనుల గుర్తింపు, ప్రణాళికపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.
అనంతరం విబ్ -జి రామ్ -జి ద్వారా కల్పించే ఉపాధి అవకాశాలు, గ్రామ అవసరాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. వ్యవసాయానికి ఉపయోగపడే పనులతో పాటు గ్రామ ప్రజలకు అవసరమైన పలు అభివృద్ధి పనులను పథకంలో చేర్చేందుకు గ్రామసభ తీర్మానించింది. గుర్తించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి వచ్చే ఆర్థిక సంవత్సరం లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంకణాల శ్రావణి నరేష్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ గుండా వెంకటేశం, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్, అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అశోక్ నగర్ (55వ డివిజన్) లో అసంపూర్తి మురికికాల్వ నిర్మాణం

**తీవ్ర ఇబ్బందుల్లో స్థానికులు**

**కరీంనగర్, క్రైమ్ అక్టోబర్ 2 ( జనంసాక్షి ) :**



కరీంనగర్ పట్టణంలోని 55వ డివిజన్, అశోక్ నగర్ ప్రాంతంలో శక్తి సదన్ పక్కన గత మూడేళ్ల క్రితం చేపట్టిన మురికికాల్వ (డ్రైనేజీ) నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. దీనివల్ల ఆ రహదారి గుండా రాకపోకలు సాగించే స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
?మురికికాల్వ నిర్మాణం సగానికే ఆగిపోవడంతో దారి ఇరుకుగా మారి, కాల్వలోని వ్యర్థాలు, నీరు నిలిచిపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. ఈ విషయమై ఈ ప్రాంత వాసులు మున్సిపల్ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని నిరసన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల వర్షాకాలంలో రోడ్డుపై నీరు నిలిచి రాకపోకలు పూర్తిగా స్తంభించిపోతున్నాయని ఆవేదన చెందుతున్నారు.

# స్వచ్ఛందంగా సేవ చేసేందుకు ముందుంటా

## చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు ముజ్జా లక్ష్మణరావు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 02 జనంసాక్షి:**
సేవా మార్గంలో స్వచ్ఛందంగా సేవ చేసేందుకు ముందుగా ఉంటూ శివాజీ మహారాజ్ సేవా సమితి ద్వారా జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ప్రజా సేవకై తల సేమియా బాధితులకు రక్త నిధిని సేకరించి రెడ్ క్రాస్ కు అందించడం జరిగింది. ఆ కార్యక్రమంలో భాగంగానే రక్తన్ని 100 కొలది రక్తము యూనిట్లను, రక్తదానం చేశారు. అంతేకాకుండా సమాజ సేవలో భాగంగా శివాజీ మహారాజ్ సేవా సమితి ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేసి ముందుండి జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తున్నారు. అందులో భాగంగానే ప్రస్తుతం నిజామాబాద్ జిల్లాలో జరుగుతున్న రెడ్ క్రాస్ ఎన్నికల యందు పోటీలో నిలబడి జిల్లా ప్రజలకు మరింత సేవా కార్యక్రమాలు అందించేందుకు సేవ మార్గంలో ఉండే విధంగా యువత సహాయంతో మరింత సేవాభావ కార్యక్రమాలు నిర్వహించాలని ఆలోచనతో రెడ్ క్రాస్ ఎన్నికల యందు పోటీలో



ఉన్నారు, అంతేకాకుండా రెడ్ క్రాస్ ఎన్నికల యందు ఇందూరు సేవా సమితి ప్యానల్ తరఫున ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. శివాజీ మహారాజ్ సేవా సమితి ద్వారానే కాకుండా రెడ్ క్రాస్ సేవా సంస్థ ద్వారా మరింత సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమం చేసేందుకు ముందుంటున్నానని ప్రత్యేకంగా జనం సాక్షి పత్రికకు హిందూ సేవా సమితి ప్యానల్ అభ్యర్థి ముజ్జా లక్ష్మణరావు వివరించారు.



## నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపికపై రైతులకు అవగాహన

**సదాశివనగర్, అక్టోబర్ 2 (జనంసాక్షి):**
సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలో నిర్వహించిన ఎః-ఉ ఖీంఓ ఉ గ్రామసభలో రైతులకు వ్యవసాయ సంబంధిత అంశాలపై మండల వ్యవసాయ అధికారి ఏవో ప్రజాపతి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావంతో పంటలు, వ్యవసాయ కార్యకలాపాలపై పడే ప్రభావం, రబీ సీజన్‌లో నీటి లభ్యతను బట్టి సాగు చేయాల్సిన పంటలపై వివరించారు.
పంటల వైవిధ్యీకరణతో రైతులకు కలిగే ప్రయోజనాలు, ఫార్మ్ పాండ్ల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని సాగునీటి అవసరాలను తీర్చుకునే విధానం, నీటి పొదుపు వ్యవసాయ పద్ధతుల ప్రాధాన్యతను వివరించారు. స్థానిక వాతావరణ పరిస్థితులు, భూసారం, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని, తక్కువ నీటితో అధిక ప్రయోజనం పొందే సాగు పద్ధతులను అవలంబించాలని సూచించారు. నీటి వనరుల పరిరక్షణతో పాటు వ్యవసాయంలో ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టడం ద్వారా పంట నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు.

## గాంధేయ మార్గం ఆదర్శం, అనుసరణీయం జయంతి వేడుకల్లో మేయర్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 02 జనం సాక్షి:**
గాంధేయ మార్గం అందరికి ఆదర్శం, అనుసరణీయమని నగర మేయర్ కూరగాయల ఉమారాణి అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని శు క్రవారం నిజామాబాద్ నగరంలోని గాంధీచౌక్ లో గల మహాత్ముని విగ్రహానికి మేయర్ తో పాటు అదనపు కలెక్టర్



భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఇరువురు జాతి నేతలు దేశానికి అందించిన సేవల గురించి కొనియాడారు. మహనీయులు చూపిన బాటలో పయనిస్తూ దేశాభ్యున్నతికి, సమాజ హితానికి పాటుపడాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ఆయా సంఘాల ప్రతినిధులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# వరి పంటను పరిశీలించిన ఏవో

**సదాశివనగర్ అక్టోబర్ 2(జనంసాక్షి):**
సదాశివనగర్ మండలంలోని మర్కల్ గ్రామ శివారులోని వరి పంట పొలాలను వ్యవసాయ అధికారి ఏ. వో ప్రజాపతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పంటల



పరిస్థితిని పరిశీలించి, వరి పంటలో అగ్గి తెగులు (బ్లాస్ట్), బ్యాక్టీరియల్ లీఫ్ బ్లైట్ (బీఎల్‌బీ), పానికల్ మైట్, ఫాల్స్ స్మట్ వంటి తెగుళ్లు, పురుగు సమస్యలను గుర్తించారు.
ఈ సందర్భంగా రైతులకు తెగుళ్ల నివారణ, సమగ్ర యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. అగ్గి తెగులు, ఫాల్స్ స్మట్ నివారణకు అధిక మోతాదులో నత్రజని ఎరువుల వినియోగాన్ని నివారించి, సమతుల్య ఎరువులు వినియోగించాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో సిఫార్సు చేసిన నమోదిత శిలీంద్రనాశక మందులను సూచించిన మోతాదులో మాత్రమే వినియోగించాలని తెలిపారు.బ్యాక్టీరియల్ లీఫ్ బ్లైట్ నివారణకు అధిక నత్రజని వినియోగాన్ని తగ్గించడంతో పాటు పొలంలో నీరు నిల్వ ఉండకుండా సరైన నీటి పారుదల చర్యలు చేపట్టాలని సూచించారు. పానికల్ మైట్ నివారణకు పంటను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, అవసరమైనప్పుడు సిఫార్సు చేసిన నమోదిత అకారిసైడ్‌ను మాత్రమే వినియోగించాలని తెలిపారు.తెగుళ్లు సోకిన కంకులను, ఫాల్స్ స్మట్ బంతులను తొలగించి నాశనం చేయాలని సూచించారు. రైతులు సమగ్ర పురుగు, తెగుళ్ల యాజమాన్య పద్ధతులను (ఎఖఆఓ) పాటించాలని, మందుల వినియోగంలో సూచించిన మోతాదు, భద్రతా ప్రమాణాలు, నిరీక్షణ కాలాన్ని తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు.
పంటను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన నివారణ చర్యలు చేపడితే పంట నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని రైతులకు తెలిపారు.



## మహాత్మా గాంధీ జయంతి వేడుకలు..

**బాల్కొండ న్యూస్ 2 అక్టోబర్ (జనం సాక్షి)**
బాల్కొండ మండల పట్టణ కేంద్రంలో ఈరోజు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీగారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీజీ చేసిన సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. అనంతరం గాంధీజీ ఆశయాలను స్మరించుకుంటూ వృద్ధులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ పట్టణ అధ్యక్షులు కుందారపు శ్రీనివాస్ గారు గాంధీజీకి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మొహమ్మద్ యూనూస్, సంజయ్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు గడ్డం రవి,మండల కార్యదర్శులు నల్లూరి హరికృష్ణ, పుప్పాల విద్యాసాగర్, పుల్లాయి నవీన్ కుమార్, మార పురుషోత్తం,పిట్ల దయాకర్,సయ్యద్ రియాజ్, బాల్కొండ గ్రామ ఉపసర్పంచ్ గాండ్ల రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్, మండల యూత్ ఉపాధ్యక్షులు విక్కీ, మర్కజ్ కమిటీ అధ్యక్షులు మజారుద్దీన్, బాల్కొండ మాజీ ఉపసర్పంచ్ వాహబ్, దివాన్ వెంకటేష్, షేరు, పిప్పర అశోక్, ఆరిఫ్, మేకా నాగేష్, మేక సతీష్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గాంధీజీ చూపిన అహింసా మార్గం, సత్యం, సేవాభావాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని నాయకులు పిలుపునిచ్చారు.

### మహాత్మా గాంధీ సేవలు ఆచరణీయం మరియు ఆదర్శం - సర్పంచ్ మాదరి శ్రీనివాస్

**గన్నేరువరం, అక్టోబర్ 02 (జనంసాక్షి):**
జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మాదాపూర్ గ్రామంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాదరి శ్రీనివాస్ మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత మరియు గ్రామ స్వరాజ్య మార్గాలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన గ్రామాలను నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కళ్లెం అనిత, ఏఈఓ సాయికుమార్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చౌక్‌లో ఘన నివాళులు

**బాన్సువాడ, అక్టోబర్ 2: (జనంసాక్షి )**
మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి, సహనం వంటి విలువలను ప్రపంచానికి చాటి చెప్పిన మహాత్మ గాంధీ మహనీయుడని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ చూపిన అహింసా మార్గం, ప్రజలను ఏకం చేసిన నాయకత్వం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, సమానత్వం కలిగిన, సామాజిక న్యాయంతో కూడిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని



పిలుపునిచ్చారు. గాంధీ ఆలోచనలు నేటి సమాజానికి మాత్రమే కాకుండా భావితరాలకు కూడా మార్గదర్శకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాసుల విజయ, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ గంజ్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

## సత్యం, అహింస, శాంతి మార్గాలు గాంధీజీ చూపిన బాటలు : అదనపు కలెక్టర్ విక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2 (జనంసాక్షి)**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గంజ్‌లో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ అనుసరించిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. స్వచ్ఛత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను అలవర్చుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం ప్రజలందరి బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

## మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2 (జనంసాక్షి)**

మున్సిపల్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొని, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, "మహాత్మా గాంధీ దేశానికి అందించిన సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత వంటి విలువలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమైనవి" అని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనిస్తూ, స్వచ్ఛతకు ప్రాధాన్యతనిస్తూ ప్రజాసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్పర్సన్ కాసార్ల గోదావరి ,కమిషనర్ పర్వతాలు ,ఏఖూ వినీత్, ఏఖహా సాయి కిరణ్, మల్లికార్జున్, ఽఇ వేణు ప్రసాద్, మేనేజర్ భాగ్యలక్ష్మి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సబ్ స్టేషన్ లో రైతుల ధర్నా

**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 02 (జనంసాక్షి):**

పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో శుక్రవారం కాటేపల్లి, కాటేపల్లి తాండా రైతులు ధర్నా నిర్వహించారు. ప్రతి రోజు విద్యుత్తు కోతలు విధించడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవ్వాల్సిన కరెంటు ఇవ్వకుండా రికార్డులలో ఇచ్చినట్లు రాయడాన్ని తప్పు పట్టారు. ఉన్నతాధికారులు వచ్చే వరకు ధర్నా విరమించేది లేదని తెలిపారు. కాటేపల్లి తండాలో డీడీలు కట్టిన కనెక్షన్ ఇవ్వట్లేదని, విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతున్నాయని ప్రమాదం పొంచి ఉందని తెలిపిన సరి చేయడం లేదని, ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని తండావాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ఫోన్ ద్వారా సమస్యను తెలుపగా రేపు ఉదయం కాటేపల్లి గ్రామానికి వస్తామని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఒకవేళ అధికారులు గ్రామానికి రాకుంటే మళ్లీ ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# కామారెడ్డి నిజాంసాగర్ చౌరస్తాలో చెన్నై, కిసాన్ షాపింగ్ మాల్స్ ప్రారంభం

## వాణిజ్య రంగం విస్తరణతో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి: ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2 (జనంసాక్షి)**

కామారెడ్డి పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన చెన్నై షాపింగ్ మాల్, కిసాన్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ విశిష్ట అతిథిగా హాజరై రెండు షాపింగ్ మాల్స్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన షాపింగ్ మాల్స్ యాజమాన్యాలకు శుభాకాంక్షలు తెలిపారు.

**పట్టణ అభివృద్ధికి వాణిజ్య సంస్థలు దోహదం**

ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ కామారెడ్డి పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కొత్తగా వాణిజ్య సంస్థలు, షాపింగ్ మాల్స్ ఏర్పాటు కావడం శుభపరిణామమని అన్నారు. ఇలాంటి సంస్థల ద్వారా పట్టణ ప్రజలకు నాణ్యమైన వస్తువులు, మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. వాణిజ్య కార్యకలాపాలు విస్తరించడం వల్ల పట్టణ ఆర్థిక ప్రగతికి తోడ్పాటు లభిస్తుందని తెలిపారు.

వ్యాపార, వాణిజ్య రంగాలు అభివృద్ధి చెందడం వల్ల స్థానికంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఇతర వ్యాపారులకు కూడా కొత్త అవకాశాలు ఏర్పడతాయని అన్నారు. చెన్నై షాపింగ్ మాల్, కిసాన్ షాపింగ్ మాల్ యాజమాన్యాలు వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు.



**కామారెడ్డి అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత**

కామారెడ్డి పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని షబ్బీర్ అలీ తెలిపారు. పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు వ్యాపార, వాణిజ్య రంగాల అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కొత్త వాణిజ్య సంస్థల ఏర్పాటుతో పట్టణంలో వ్యాపార కార్యకలాపాలు మరింత విస్తరించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి, మాజీ డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, కామారెడ్డి పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, ఇప్ప శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు



గోనె శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూమని బాలరాజ్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మహాత్మగాంధీ జయంతి వేడుకలు

**భిక్కనూరు అక్టోబర్ 02 (జనం సాక్షి):**



భిక్కనూరు మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి గ్రామ ఉప సర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి పాలకవర్గ సభ్యులు కలిసి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ దేశానికి అందించిన అహింస,సత్యాగ్రహం,శాంతి,స్వాతంత్ర పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు, ప్రజలు గాంధీజీ ఆశయాలను ఆచరించాలని ఈసందర్భంగా పేర్కొన్నారు,ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, వార్డు సభ్యులు గజ్జె వేణు, పడిపల్లి సిద్ధారెడ్డి,సురేష్ గౌడ్, రాజు, సుజాత, మమత,మాధురి,సిద్ధవ, చంద్రకళ, నాయకులు మహిపాల్ రెడ్డి, దయాకర్ రెడ్డి,రాజబాబు గౌడ్, మద్దూరి రవి, నర్మల రామచంద్రం, పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సి పి ఐ ఆధ్వర్యంలో మతసామరస్య దినోత్సవ ర్యాలీ

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 02 జనంసాక్షి:**

మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 122 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం అక్కడనుండి సిపిఐ ఆధ్వర్యంలో ర్యాలీగా గాంధీ చౌక్ కు చేరుకొని మహాత్మ గాంధీజీ 157 వ జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సి పి ఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.ఓమయ్య లు మాట్లాడుతూ ఖీూా-ఃఏఖ పాలనలో మతపరమైన విభజన పెరుగుతున్నదని తెలిపారు. ప్రజా సమస్యలపై ప్రజలు ఐక్యమవుతున్న తరుణంలో కుల,మతాలను రెచ్చగొట్టి ప్రజల్లో విభజనలు తెచ్చే విధానాన్ని నిరసిస్తూ, భారతదేశ సామాజిక రూపాన్ని రక్షించుకోవాలని మరియు మతసామరస్యాన్ని బలోపేతం చేయాల్సిన అత్యవసరాన్ని తెలియజేస్తూ లాల్ బహదూర్ శాస్త్రి మరియు మహాత్మా గాంధీజిల జయంతి జరుపుకుంటున్నామని అన్నారు. అక్టోబర్ 2వ తేదీని దేశవ్యాప్తంగా మతసామరస్య దినోత్సవంగా నిర్వహించాలని




సిపిఐ జాతీయ పార్టీ పిలుపునిచ్చిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు బి.రఘురాం,ఆలీ, ఇమ్రాన్, హనుమాన్లు, బొంబాయి.గంగారం, ఫెరోజ్, సక్కి. సురేష్, శుభోదు,గోవర్ధన్,ప్రసాద్, రాధాకుమార్ పాల్గొన్నారు.

### సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత వంటి గాంధీజీ

# ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలి

**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 02, (జనంసాక్షి) :**
మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఎల్లారెడ్డిపేట మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్, గ్రామపంచాయతీ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో సత్తయ్య, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దివ్య జ్యోతి, ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో సిఐ వెంకటేష్, ఎస్ఐ రమేష్, ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట గల గాంధీ విగ్రహనికి సర్పంచ్ ఎలగందుల నరిసింహులు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విగ్రహానికి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు ఆర్య వైశ సంఘ ప్రతినిధులు పాల్గొని పూలమాలలు వేని ఘనంగా నివాళులు అర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు సూడిది రాజేందర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహరచార్యులు, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో పాఠశాల కరస్పాండెంట్ ఎండి లతీఫ్‌లు గాంధీజి చిత్రపటాలను ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాచర్ల గొల్లపల్లి బస్టాండ్‌లో గాంధీ విగ్రహానికి సర్పంచ్ కొండ రమేష్‌గౌడ్ పూలమాలలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గాంధీజీ జీవిత విశేషాలు, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరు అచరించాలని వారు సూచించారు. విద్యాసంస్థల్లో విద్యార్థులకు గాంధీజీ సిద్దాంతాలపై ప్రసంగాలు,



వ్యాసరచన, చిత్రలేఖనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు గాంధీజీ జీవితానికి సంబంధించిన విషయాలను ప్రసంగాల ద్వారా వివరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, ఉపసర్పంచ్ బందారపు బాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కృష్ణయాదవ్, ఆర్యవైశ సంఘం అధ్యక్షులు బొమ్మకంటి రవీందర్‌గుప్తా, ప్రతినిధులు బొమ్మకంటి రాజయ్య గుప్తా, గంట నాగేంద్రం గుప్తా, రేపూరి లక్ష్మినారాయణ గుప్తా, బుచ్చు ఆంజనేయులు గుప్తా, బొమ్మకంటి శ్రీనివాస్, రాము గుప్తా, కాంగ్రెస్ పార్టీ నాయకులు సద్ది లక్ష్మారెడ్డి, షేక్ గౌస్, గుండాడి రాంరెడ్డి, చెన్నిబాబు, బిపేట రాజ్‌కుమార్, బండారి బాల్‌రెడ్డి, నంది కిషన్, మేగి నర్సయ్య, పందిళ్ళ లింగంగౌడ్, ఎడ్ల సందీప్, పందిర్ల పరశురాములుగౌడ్, బాలయ్య గౌడ్, మిర్యాల్‌కర్ చందు, దోంతి రాజేందర్‌రెడ్డి, మెండే శ్రీనివాస్ యాదవ్, నాయకులు సందుపట్ల లక్ష్మారెడ్డి, అంతేర్పుల తిరుపతి, గుండాడి వెంకట్‌రెడ్డి, పారిపెల్లి రాంరెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# పాతికేళ్లుగా రక్తదానం...53 సార్లు ప్రాణదానం

**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 02, (జనంసాక్షి) :**
రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలనే సంకల్పంతో గత 25 ఏళ్లుగా 53 సార్లు రక్తదానం చేస్తూ మానవత్వానికి ప్రతీకగా నిలుస్తున్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన వంగ గిరిధర్‌రెడ్డి సరిగ్గా 25 ఏళ్ల క్రితం మహాత్మా గాంధీ జయంతి రోజున రక్తదానం చేయడంతో ప్రారంభమైన ఆయన సేవ ప్రయాణం నేటికి నిరంతరాయంగా కొనసాగుతుంది. స్వచ్ఛంద సేవా సంస్థను



ఏర్పాటు చేసి రక్తదానంపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన వారికి రక్తాన్ని అందించేందుకు తనవంతు సహకారం అందిస్తున్నారు. ఇప్పటివరకు హైదరాబాద్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్, పుట్టపర్తి, వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పలుమార్లు రక్తదానం చేశారు. రక్తం అవసరమైన సమయంలో తనకు సాధ్యమైనంత మేరకు స్పందిస్తూ ఎంతోమందికి సహాయం అందించారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం సిద్దిపేటలోని ప్రభుత్వ జనరల్ బ్లడ్ సెంటర్‌లో మరోసారి రక్తదానం చేశారు. పాతికేళ్లుగా రక్తదానాన్ని ఒక సేవా కార్యక్రమంగా కాకుండా బాధ్యతగా బావిస్తూ కొనసాగిస్తున్న గిరిధర్‌రెడ్డిని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం లభిస్తుందని, అందుకే ప్రతి ఒక్కరు వీలైనప్పుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.




# ఉపసర్పంచ్‌ల చెక్ పవర్‌పై విధిస్తున్న ఆంక్షలను వెంటనే తొలగించాలి

**◆ఉపసర్పంచ్‌ల హక్కులను కాపాడాలి ◆చెక్ పవర్‌ను యథావిధిగా కొనసాగించాలి**

**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 02, (జనంసాక్షి) :**
ఉపసర్పంచ్‌ల హక్కులను కాపాడాలని చెక్ పవర్ యథావిధిగా కొనసాగించాలని ఎల్లారెడ్డిపేట మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మందాటి రాము యాదవ్ అన్నారు. ఉపసర్పంచ్‌లు రాజ్యాంగ బద్దంగా బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నుకోబడిన వారు కాబట్టి ఉపసర్పంచ్‌లకు గౌరవంతో పాటు గౌరవ వేతనం ఇవ్వాలని, నిధులు దుర్వినియోగం కాకుండా ఉండాలంటే ఉపసర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్‌తో పాటు మండల సర్వ సభ్య సమావేశానికి ఆహ్వానించాలని రాష్ట్ర ప్రభుత్వంను ఆయన డిమాండ్ చేశారు. ఉపసర్పంచ్‌ల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమిస్తామని మందాటి రాము యాదవ్ అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమను గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# వేములవాడలో రాజన్న కోడె మృతి..

**- ఫోన్ చేసినా పట్టించుకోని పశువైద్యాధికారి**

**- సమయానికి వైద్యం అందకే కోడె మృతి చెందిందని రైతు నర్సయ్య ఆరోపణ**

**వేములవాడ, అక్టోబర్ 2(జనంసాక్షి):**
దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తులు మొక్కుబడిగా సమర్పించిన కోడెలను 'రాజన్న ప్రసాదం' పేరిట ఉచితంగా రైతులకు పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు అయ్యోరుపల్లి గ్రామానికి చెందిన రైతు నర్సయ్యకు గత రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రెండు రాజన్న కోడెలను అందజేశారు. ఆ కోడెలు వ్యవసాయ పనుల్లో రైతుకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయి. కాగా, గత రెండు రోజులుగా అందులో ఒక కోడె తీవ్ర జ్వరంతో బాధపడుతోంది. అనారోగ్యానికి గురైన కోడెకు వైద్యం అందించాలని రైతు నర్సయ్య స్థానిక పశు వైద్యాధికారికి ఎన్నిసార్లు ఫోన్ చేసి వేడుకున్నా ఆయన ఏమాత్రం స్పందించలేదని బాధిత రైతు ఆరోపించారు.వైద్యుని నిర్లక్ష్యం కారణంగా సరైన సమయంలో వైద్యం అందక ఆ కోడె శుక్రవారం మృతి చెందిందని రైతు కన్నీరుమున్నీరయ్యారు. సకాలంలో స్పందించకుండా కోడె మృతికి కారణమైన పశు వైద్యాధికారిపై ఉన్నతాధికారులు తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రైతు నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, కోడె మృతితో తీవ్రంగా నష్టపోయిన పేద రైతుకు ప్రభుత్వం, ఆలయ అధికారులు స్పందించి మరొక రాజన్న కోడెను ఉచితంగా అందజేసి ఆదుకోవాలని అయ్యోరుపల్లి గ్రామ రైతులు, స్థానికులు కోరారు.



## గాంధీజీ ఆశయాలను కొనసాగించాలి-మత సామరస్యాన్ని కాపాడాలి..

**- సర్ ప్రక్రియ పేరుతో ఓట్ల తొలగింపు ప్రయత్నం..**

**- ఓటు చోరీకి పాల్పడుతున్న సిఇఓ జ్ఞానేష్‌కుమార్‌ను బర్తరఫ్ చేయాలి..**

**- గాంధీ జయంతి కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
దేశానికి స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహాత్మా గాంధీ ఆశయాలను ప్రజలు కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పేర్కొన్నారు.శుక్రవారం మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా గోదావరిఖని చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి ఆయన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కనకరాజులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ అహింసా మార్గంలో ఉద్యమాలు నిర్వహించి బ్రిటిష్ పాలకుల నుండి దేశ ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కల్పించారని అన్నారు. దేశంలోని అన్ని మతాల మధ్య మంచి సంబంధాలు కలిగి ఉండి మత సామరస్యాన్ని కాపాడారని తెలిపారు. నేడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ పేరుతో 13కోట్ల ఓట్లను తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా దళితులు,గిరిజనులు, క్రిస్టియన్లు, మైనారిటీల ఓట్లను మ్యాపింగ్ లేదనే సాకుతో తొలగించేందుకు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.బీజేపీ ప్రభుత్వం ఓట్ల చోరీకి పాల్పడుతోందని, వెంటనే సీఈఓ జ్ఞానేష్ కుమార్‌ను బర్తరఫ్ చేయాలని దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమిస్తున్నాయని అన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అక్రమంగా ఓట్లను తొలగించవద్దని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కార్పొరేటర్ సూర్య, నాయకులు తొడుపునూరి రమేష్ కుమార్, శనిగరపు చంద్ర శేఖర్,కరీం,పడాల కనకరాజు, సిరిసిల్ల మల్లేష్, నూకల మొండి,జగన్,జగదీశ్వర్ ,సిర్ర మైసయ్య,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలప్పుడే పార్టీలు అభివృద్ధిలో అందరూ సమానమే..

**- లింగాపూర్‌ను కలిసికట్టుగా అభివృద్ధి చేద్దాం.. - రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక 29వ డివిజన్ పరిధిలోని లింగాపూర్,హౌసింగ్ బోర్డ్ ప్రాంతాలకు అండగా ఉండి అభివృద్ధి చేయాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌ను క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి పలు అభివృద్ధి పనులకు నిధులు కోరిన 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రవి- రజినీలతో సుదీర్ఘంగా చర్చించారు.ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ మాట్లాడుతూ ఎన్నికలప్పుడే పార్టీలని, ఆ తర్వాత అందరూ నాకు



సమానమే అని లింగాపూర్,హౌసింగ్ బోర్డ్ ప్రాంతాన్ని అభివృద్ధి చేద్దామని, ముఖ్యంగా 29వ డివిజన్ అభివృద్ధికి అండగా ఉంటానని మక్కాన్‌సింగ్ హామీ ఇచ్చారు.పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించే విధంగా ముందుండాలని సూచించినట్టుగా 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని-రవి తెలిపారు.త్వరలో లింగాపూర్ శివారులో సోలార్ ప్లాంట్ నిర్మించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అదేవిధంగా లింగాపూర్ అభివృద్ధికి ప్రత్యేకంగా సుమారు 8 కోట్ల రూపాయల నిధులను కేటాయించడమే కాకుండా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది మోడల్ డివిజన్‌గా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే శాలువాతో సత్కరించిన అనంతరం, 29వ డివిజన్ ప్రజల పక్షాన కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని -రవి కృతజ్ఞతలు తెలిపారు.